# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-08-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **అమరావతి లోని రాష్ట్ర సచివాలయం లో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం కొనసాగుతోంది.**

2. **ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ మూడు రోజుల పర్యటన విశాఖపట్టణంలో ఈరోజు నుంచి ప్రారంభమైంది.**

3. **కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.**

4. **ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.**

5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.**

==========================

అమరావతి లోని రాష్ట్ర సచివాలయం లో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈరోజు సమీక్ష సమావేశం కొనసాగుతోంది. అనంతరం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు SIPB సమావేశం కూడా జరగనుందని అధికారులు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని నెలకొన్న వాతావరణ పరిస్థితులు, కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

--------------------------

వాయువ్య బంగాళాఖాతం, దాని సరిహద్దు ఒడిశా తీర ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి జి లక్ష్మీ తెలియజేస్తూ...

వాయిస్..33 సెకన్లు

--------------------------

భారీ వర్షాల నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం పెరుగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.. బ్యారేజీకి ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3 లక్షల 62 వేల క్యూసెక్కులుగా

కొనసాగుతోందని వివరించారు. నదీ పరివాహక పొలాల్లోకి, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.

---------------------------

కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర, అల్లూరి, ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అధికారులంతా సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు.

---------------------------

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలో ఎటువంటి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితి పై అధికారులతో మంత్రి ఫోన్ లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి. అధికారులందరూ అప్రమత్తతతో ఉండి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

---------------------------

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రకాశం జిల్లా తూర్పు నాయుడు పాలెంలోని మంత్రి నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఆయన ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 101 మంది లబ్దిదారులకు 57లక్షల 70వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..

వాయిస్ 29 సెకన్స్

---------------------------

విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈరోజు నుంచి 3 రోజుల పాటు నిర్వహించే జనసేన విస్తృత స్థాయి సమావేశ ఏర్పాట్లను ఆ పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. స్టేడియంలో ప్రధాన ప్రాంగణానికి అల్లూరి ప్రాంగణంగా నామకరణం చేసి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరిస్తూ..

వాయిస్ 28 సెకన్స్

---------------------------

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ మూడు రోజుల పర్యటన విశాఖపట్టణంలో ఈరోజు నుంచి ప్రారంభమైంది. ఈరోజు, రేపు, ఎల్లుండి జనసేన పార్టీకి చెందిన విస్తృతస్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. పార్టీ లెజిస్లేచర్ మీటింగ్ తో పాటూ-- వివిధ రంగాల ప్రముఖులతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎల్లుండి “సేనతో సేనాని” అనే బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగిస్తారు.

---------------------------

క్లీన్ ఇండియా – గ్రీన్ ఇండియా లక్ష్యంగా చెత్త సేకరణ మిషన్ – డస్ట్ బిన్ లను రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నిన్న నంద్యాల జిల్లా బనగానపల్లెలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా బనగానపల్లె గ్రామపంచాయితీలో 58 లక్షల రూపాయల పంచాయతీ నిధులతో స్మార్ట్ కాంపాక్టర్ మిషన్ ను కొనుగోలు చేసినట్లు మంత్రి తెలుపుతూ..

వాయిస్ 31

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు రేపు సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలలో కోన సాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 541 పాయింట్ల నష్టంతో 80 వేల 275 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 149 పాయింట్ల నష్టంతో 24 వేల 561 వద్ద ట్రేడవుతోంది.

---------------------------

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో కైకలూరులో రేపు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.జితేంద్ర బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-30 సంవత్సరాల వయసు గల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 6281119575, 9676140314,నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

======================